క్లుప్తంగా

ఫోన్ ట్యాపింగ్ సిగ్గుచేటు

నేలకొండపల్లి: ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన ప్రతీ ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకోవాలని పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకుడు రావెళ్ల కృష్ణారావు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌ను అస్థిత్వ పరిచేందుకు ఆనాటి పాలకులు కుట్ర చేయటం సిగ్గు చేటన్నారు. ఈనేపథ్యాన పాలేరు నియోజకవర్గంలోనూ ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు వస్తున్న వార్తలపై సమగ్ర విచారణ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

గుండెపోటుతో అంగన్‌వాడీ టీచర్ మృతి


రంగాబాయి(ఫైల్)

రఘునాథపాలెం: మండలంలోని వీవీపాలెం ఎస్టీ కాలనీ అంగన్‌కేంద్రం టీచర్ బానోత్ రంగాబాయి(46) గుండెపోటుతో మంగళవారం మృతిచెందారు. గ్రామస్తులు కథనం ప్రకారం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. ఈక్రమంలో మంగళవారం రంగాబాయికి గుండెపోటుకు గురై ఆస్పత్రికి తరలించే క్రమంలోనే మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మృతురాలికు భర్త, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. మృతదేహాన్ని ఎంపీటీసీ యరగర్ల హనుమంతురావు, ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

చలివేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావాలి


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సురేష్

ఖమ్మంరూరల్: ప్రజల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రాలు ఏర్పాటు చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. మండలంలోని ఏదులాపురంలో పొన్నెకంటి చక్రవర్తి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మానవతా దృక్పథంతో ప్రజల దాహార్తి తీర్చేందకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మిడకంటి చినవెంకటరెడ్డి, చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, మేళ్లచెరువు గురవయ్య, ఆరెంపుల సతీష్, ఎం.కిరణ్, ఎల్లయ్య, మహేష్, గరిక బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిగా వెంకటేష్

ఖమ్మంరూరల్: భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా సహాయ కార్యదర్శిగా మండలంలోని ఎంవెంకటాయపాలెంకు చెందిన చాపల వెంకటేష్ మంగళవారం ఎన్నికయ్యారు. నగరంలోని మంచికంటి భవన్‌లో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలో వెంకటేష్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం శక్తివంచనలేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈమేరకు వెంకటేష్‌ను సీపీఎం నాయకులు నండ్ర ప్రసాద్, నాగేశ్వరరావు, రామయ్య తదితరులు అభినందించారు.

వీవీపాలెం రామాలయ చైర్మన్‌గా శివరామకృష్ణ

రఘునాథపాలెం: మండలంలోని వీవీపాలెం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ నూతన చైర్మన్‌గా గంగవరపు శివరామకృష్ణ నియమితులయ్యారు. మంగళవారం ఉగాది పర్వదిన సందర్భంగా దేవాలయానికి వచ్చిన సభ్యులు శివరామకృష్ణను ఎన్నుకొని ఘనంగా సన్మానించి పలువురు అభినందించారు.

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	28	బచ్చలికూర	5
వంకాయ	16		20
బెండకాయ	16	పాలకూర	2
పచ్చిమిర్చి	36		10
కాకర	36	చుక్కకూర	2
బీర	30		10
దొండ	18	తోటకూర	2
పొట్లకాయ	40		10
చిక్కుడు	100	గోంగూర	2
గోరుచిక్కుడు	34		10
క్యాబేజీ	26	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	20		20
ఆలుగడ్డ	34	కొత్తిమీర	1
చామగడ్డ	46		30
క్యారెట్	40	పుదీన	1
క్యాప్సికం	70		20

-ఖమ్మం వ్యవసాయం



‘క్రోధి’ వైభోగం..!

ప్రతి ఇంటా షడ్రుచుల సందడి

- ఆలయాలను దర్శించుకున్న భక్తులు
- పంచాంగ శ్రవణానికి ప్రాధాన్యమిచ్చిన ప్రజలు
- వ్యవసాయ పనులను అన్నదాతలు, నూతన దస్త్రాలను ప్రారంభించిన వ్యాపారులు

నూతన తెలుగు సంవత్సరం ‘క్రోధి’ నామ సంవత్సరం ప్రారంభం సందర్భంగా ఉగాది పర్వదినాన్ని జిల్లా ప్రజలు మంగళవారం ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. షడ్రుచుల ఉగాది పచ్చడి తయారు చేసి స్వీకరించడంతో పాటు ఆలయాలను దర్శించి పూజలు చేశారు. అలాగే పంచాంగం విని రాశులవారిగా వివరాలు తెలుసుకున్నారు. వివిధ వర్గాల ప్రజలు వారు నిర్వహించే పనులను ప్రారంభించారు.

-సాక్షి నెట్‌వర్క్


ఖమ్మంఅర్బన్: ఇందిరానగర్ బాలగణపతి ఆలయంలో స్వామి వారి ప్రత్యేక అలంకరణ


కామేపల్లి: కొత్తలింగాలలో కోటమైసమ్మ అమ్మవారి దర్శనం ఇలా..


ఖమ్మంగాంధీచౌక్: శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో హారతి ఇస్తున్న అర్చకుడు


తిరుమలాయపాలెం: సుబ్లేడు రామాలయంలో పూజలు చేస్తున్న భక్తులు


ఖమ్మంగాంధీచౌక్: శ్రీ స్తంభాద్రి దేవాలయంలో పంచాంగ పఠనం చేస్తున్న పండితులు


ఖమ్మంలోని స్తంభాద్రి గుట్టపై భక్తుల కోలాహలం


స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుంటున్న ఎంపీ నామా, ఎమ్మెల్సీ తాతా


స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి బారులుదీరిన భక్తులు


ఖమ్మంలో బారులుదీరిన భక్తులు


ఖానాపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధ్వజ స్తంభం వద్ద పూజలు చేస్తున్న మహిళలు


ఖమ్మంగాంధీచౌక్: వర్తక సంఘం భవనంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధుల పూజలు


ఖమ్మంఅర్బన్: ఇందిరానగర్ బాలగణపతి ఆలయంలో పోటెత్తిన భక్తులు


కూసుమంచి: జీళ్లచెరువులో పంచాంగ శ్రవణం


ఖమ్మంగాంధీచౌక్: శ్రీ స్తంభాద్రి దేవాలయంలో..


కామేపల్లి: కొత్తలింగాలలో కోటమైసమ్మ అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు


ఖమ్మంరూరల్: తుంబూరు దయాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న వేదపండితులు


ఖమ్మం సహకారనగర్: ఎస్‌బీఐటీలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న చైర్మన్ కృష్ణ, కవిత దంపతులు


ఖమ్మంలోని అభయ వేంకటేశ్వరస్వామి ఆలయంలో దర్శనానికి బారులుదీరిన భక్తులు


నేలకొండపల్లి: రామదాసు మందిరంలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న భక్తులు


ఖమ్మంగాంధీచౌక్: దుర్గా మల్లికార్జున ఆలయంలో పంచాంగం వినిపిస్తున్న వేణుగోపాల శర్మ


ఖమ్మంగాంధీచౌక్: శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం

పేద ముస్లింలకు రంజాన్ తోఫా వితరణ


రంజాన్ తోఫా అందజేస్తున్న కమిటీ బాధ్యులు

ఖమ్మంమయూరిసెంటర్: రంజాన్ పండుగను పురస్కరించుకొని పేద ముస్లిం కుటుంబాలకు ముస్తఫానగర్ 23వ డివిజన్ ఆవాజ్ కమిటీ ఆధ్వర్యాన రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో బీజేపీకి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని, మూడోసారి బీజేపీ అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఖమ్మం జిల్లా ప్రజలు చైతన్యవంతంగా ఆలోచించి బీజేపీకి వ్యతిరేకంగా ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వై.విక్రమ్, వన్‌టౌన్ కార్యదర్శి ఎం.ఏ.జబ్బార్, నాయకులు ఎస్‌కె.మెహరిన్నసా బేగం, ఎస్‌కె.సత్తార్ మీయా, బి.అజితా, అంబటిపూడి సుధాకర్, డి.నాగేశ్వరరావు, వి.రాంబాబు, పి.కిరణ్, పోటు హర్షా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం

ఖమ్మంవన్‌టౌన్: రాజకీయాలకు తొలిమెట్టు విద్యార్థి సంఘాలేనని జిల్లా కాంగ్రెస్ నాయకుడు, మంత్రి తుమ్మల తనయుడు యుగంధర్ అన్నారు. మంగళవారం ఎన్ఎస్‌యూఐ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు ఉదయ్, ప్రధాన కార్యదర్శులు షేక్ ఆసిఫ్ అలీ, ఎండీ సోహెల్, నవీన్, తిఖిత్‌ల ఆధ్వర్యాన కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, రాపర్తి శరత్, లకావత్ సైదులు, నాయకుడు సాధు రమేష్‌రెడ్డి, ఆశ్రిఫ్, పాలకుర్తి నాగేశ్వరరావు, కొండూరి హృదయ్‌కిరణ్, బాణాల లక్ష్మణ్ పాల్గొన్నారు. అలాగే, కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావీద్ ఎన్ఎస్‌యూఐ జెండాను ఆవిష్కరించారు. మైనార్టీ అధ్యక్షుడు హుస్సేన్, ఆకాష్‌నాయుడు, పేరం యశ్వంత్‌వర్ధన్, శీలం శ్రీనివాస్, పాండు, కల్యాణ్ పాల్గొన్నారు.


జెండాను ఆవిష్కరిస్తున్న మహ్మద్ జావీద్

ఆదర్శ కమ్యూనిస్టు గజ్జల వెంకటయ్య


మాట్లాడుతున్న నున్నా నాగేశ్వరరావు

తిరుమలాయపాలెం: నిత్యం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసిన ఆదర్శ కమ్యునిస్టు గజ్జల వెంకటయ్య అని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని పిండిప్రోలులో సీపీఎం డివిజన్ నాయకుడు గజ్జల వెంకటయ్య వర్ధంతి సభలో పాల్గొని ఆయన మాట్లాడారు. మండలంలో సీపీఎం నిర్మాణంలో ఆయన చేసిన కృషి ఎన్నటికీ మరువలేనిదని, గజ్జల ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వెంకటయ్య స్మారక స్తూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు బుగ్గవీటి సరళ, మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, నాయకులు పప్పుల ప్రసాద్, దొడ్డ లింగస్వామి, పప్పుల ఉపేందర్, చల్లా వెంకటేశ్వర్లు, దొండేటి నిర్మల్‌రావు, నాగటి సురేష్, యాదగిరి, చామకూరి వీరన్న, గుడివాడ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్లు ఆవిష్కరణ


క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న మంత్రి పొంగులేటి

ఖమ్మం సహకారనగర్: తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం(టీపీటీఎఫ్) ఆధ్వర్యాన రూపొందించిన క్యాలెండర్లను తెలుగు సంవత్సరాన్ని పురస్కరించుకొని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. మంగళవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో క్యాలెండర్లను ఆవిష్కరించి తెలుగు సంవత్సరంలో అందరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యకమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కొరకొప్పు రామారావు, నాయకులు రాజశేఖర్, చౌహాన్, రమణ, జబ్బార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీకి బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు


ఢిల్లీ వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

ఖమ్మంఅర్బన్: రాజ్యసభ సభ్యురాలిగా ఎంపికైన జి.రేణుకాచౌదరి బుధవారం ప్రమాణస్వీకారం చేయనున్న సందర్భంగా ఖమ్మం నగరం, రఘునాథపాలెం మండలంలోని పలువురు కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఢిల్లీ వెళ్లారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, పుల్లయ్య, మాజీ సర్పంచ్‌లు బాషా, తమ్మిన్ని నాగేశ్వరరావు, రాజా తదితరులు ఢిల్లీకి తరలిన వారిలో ఉన్నారు.

డిప్యూటీ సీఎం భట్టిని కలిసిన ‘రాయల’


డిప్యూటీ సీఎంతో రాయల, తదితరులు


భట్టిని సన్మానిస్తున్న అంజిని

ఖమ్మంవన్‌టౌన్/నేలకొండపల్లి: తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పీసీసీ సభ్యుడు వడ్డే నారాయణరావులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని మధిరలోని క్యాంపు కార్యాలయంలో భట్టిని కలిసి ఘనంగా సన్మానించారు. ఈ నెల 24న జరగనున్న తమ సోదరుడి వివాహానికి నేలకొండపల్లి రావాలని కోరి భట్టికి ఉగాది పచ్చడి అందించారు.

అటెన్షన్ ప్లీజ్

ఇలా వృథా అయితే ఎలా..?


ద్వారకానగర్‌లో...


పిల్లిచిన్న క్రిష్ణతోటలో...

నగరంలో నీటి ఎద్దడి కారణంగా తాగునీటి సరఫరాను అధికారులు తగ్గించారు. అయితే వచ్చే కొద్ది నీరు కూడా లీకేజీల సమస్యతో వృథాగా పోతుంది. నగరంలోని ద్వారకానగర్‌లోని ఓ వీధిలో, పిల్లిచిన్న క్రిష్ణతోటలోని బాలాంజనేయస్వామి గుడి వద్ద మిషన్ భగీరథ పైపులైన్ నుంచి నీరు లీకేజీ అయి ఇదిగో ఇలా వృథాగా పోతున్నాయి. దీనిని చూసిన స్థానికులు తాగేందుకు, అవసరాలకు వినియోగించుకునేందుకు నీరు సక్రమంగా రాక ఇబ్బందులు పడుతుంటే.. ఇలా వృథాగా పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. ఇకనైనా నీరు వృథా కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

- ఖమ్మంమయూరిసెంటర్

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎస్. ఉపేందర్ - 99591 24151 | మధిర వీరబాబు - 98498 64638
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 | సత్తుపల్లి జి. బాబు - 79979 58225
వైరా వి. రాందాస్ - 98898 81843 | టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

ఎన్. శేషయ్య - 99121 99148
జి. నర్సింహారెడ్డి - 97054 44181
ఎస్.కె. పాషా - 97054 44182
పి. నందకుమార్ - 90102 99957